## ఆటో డ్రైవర్ల బతుకులు ఆగమాగం

**హైదరాబాద్,అక్టోబరు 27:**
కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలో ఆటో డ్రైవర్ల బతుకులు ఆగమాగం అయ్యాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, పార్టీ సీనియర్ నేత హరీశ్‌రావు అన్నారు. ఎన్నికల సమయంలో ఆటోడ్రైవర్లకు హామీలిచ్చిన కాంగ్రెస్.. గద్దెనెక్కిన తరువాత వారిని మోసం చేసిందని ఆరోపించారు. అధికారంలోకి వస్తే ఆటో కార్మికులకు ఏటా రూ.12 వేలు ఇస్తామని మ్యానిఫెస్టోలో పెట్టారని, దాని ప్రకారం ప్రతి ఆటోడ్రైవర్‌కూ రూ.24 వేల చొప్పున మొత్తం రూ.1500 కోట్లు ప్రభుత్వం బాకీ పడిందని తెలిపారు. ఈ మొత్తాన్ని సీఎం రేవంత్‌రెడ్డి చెల్లించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని ఆటోవాలాలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకునేందుకు, ఆటోడ్రైవర్లకు మద్దతుగా నిలిచేందుకు సోమవారం జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ నుంచి తెలంగాణ భవన్ వరకు కేటీఆర్ ఆటోలో ప్రయాణించారు. మరోవైపు హరీశ్‌రావు ఎర్రగడ్డలోని గోకుల్ థియేటర్ నుంచి తెలంగాణ భవన్ వరకు నుంచి ఆటోలో ప్రయాణించారు.

TGTEL/25/A0977

# తొవ్వ

సామాన్యుని ఆవేదనకు అక్షర రూపమే నా తొవ్వకు స్ఫూర్తి

## నేడు, రేపు భారీ వర్షాలు

### రాష్ట్రంపై మొంథా తుపాను ప్రభావం

**హైదరాబాద్, అక్టోబరు 27:** బంగాళాఖాతంలో ఏర్పడ్డ తీవ్ర వాయుగుండం మరింత బలపడి ఆదివారం రాత్రి తుపానుగా మారింది. ఈ తుపానుకు మొంథా అనే పేరు పెట్టినట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఈ నెల 28(మంగళవారం) ఉదయానికి ఇది తీవ్ర తుపానుగా మారే అవకాశం ఉందని తెలిపింది. మంగళవారం సాయంత్రం లేదా రాత్రి ఆంధ్రప్రదేశ్‌లోని మచిలీపట్నం, కళింగపట్నం మధ్య లో కాకినాడకు సమీపంలో ఏపీ తీరాన్ని దాటే అవకాశం ఉందని పేర్కొంది. దీని ప్రభావంతో తెలంగాణలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది. మంగళ, బుధవారాల్లో కొన్ని జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. మంగళవారం పెద్దపల్లి, ములుగు, భూపాలపల్లి జిల్లాల్లో అతి భారీ వర్షాలు, నిర్మల్, నిజామాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, నాగర్‌కర్నూల్ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది.

సంపుటి : 1 | సంచిక : 61 | మంగళవారం 28-10-2025 | ఎడిటర్ : ముఖేష్ వీరంటి | పేజీలు: 5 | వెల : 5 రూ/.






- నేడు సినీ కార్మికుల అభినందన సభ
- నియోజకవర్గంలో ఐదు రోజులు రోడ్ షోలు
- నియోజకవర్గాన్ని చుట్టేస్తున్న కేటీఆర్, హరీశ్‌రావు
- కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతల పరస్పర ఫిర్యాదులు
- సీఎం ప్రచారంపై పొన్నం ఆధ్వర్యంలో ఏర్పాట్లు
- ఎన్నికపై మహేశ్ సమీక్ష.. పాల్గొన్న భట్టి, మీనాక్షి
- ఒక్కో కాంగ్రెస్ నేతకు 100 మంది ఓటర్ల బాధ్యత
- సెగ్మెంట్లో నేడు బీజేపీ మహా పాదయాత్ర

# హీటెక్కిన ఉప ఎన్నిక ప్రచారం..

## ప్రచార రంగంలోకి సీఎం

**హైదరాబాద్, హైదరాబాద్ సిటీ, అక్టోబరు 27:**
జూబ్లీహిల్స్‌లో ఉప ఎన్నికల ప్రచారం వేడెక్కింది. ఇక్కడ గెలుపు కోసం మూడు పార్టీల నేతలూ చెమటోడుస్తున్నారు. ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ నాయకులు తమ ప్రచారాన్ని ఉధృతం చేశారు. ఇప్పటికే మంత్రులు, కాంగ్రెస్ పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజా ప్రతినిధులు పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు మద్దతుగా విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. తాజాగా, మంగళవారంనుంచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రచార రంగంలోకి దిగుతున్నారు. ఇప్పటి వరకు ఖరారైన షెడ్యూల్ ప్రకారం.. ఏకంగా ఐదు రోజులు ఆయన జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారానికి కేటాయించారు. ఒక సభతోపాటు రోడ్ షోలు నిర్వహించనున్నారు. ఆయన ఎన్నికల ప్రచారం సినీ కార్మికుల అభినందన సభతో మొదలుకానుంది. తెలుగు ఫిల్మ్ ఇండస్ట్రీ ఎంప్లాయీస్ ఫెడరేషన్, 24 కార్మిక సంఘాల ఆధ్వర్యంలో యూసుఫగూడ పోలీస్ గ్రౌండ్స్‌లో మంగళవారం సీఎం రేవంత్ రెడ్డికి అభినందన సభ జరుగుతోంది. జూబ్లీహిల్స్ నియోజకవర్గ పరిధిలో సినీ కార్మికులు గణనీయ సంఖ్యలో ఉన్న నేపథ్యంలో.. ఇక్కడి నుంచే ఆయన ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టనున్నారు. అలాగే, ఈనెల 31న వెంగళ్‌రావ్‌నగర్, సోమాజీగూడ డివిజన్లలో, నవంబరు 1న బోరబండ, ఎర్రగడ్డ డివిజన్లు, నవంబరు 4న షేక్‌పేట-1, రహమత్‌నగర్ డివిజన్లు, 5న షేక్‌పేట-2, యూసుఫగూడ డివిజన్లలో ఆయన రోజుకు గంటపాటు రోడ్‌షోలు నిర్వహించనున్నారు.

ఇవన్నీ సాయంత్రం 7 గంటలకు ప్రారంభమై 8 గంటలకు ముగుస్తాయి. ఇక, కాంగ్రెస్ పార్టీ తన ప్రచారాన్ని బైక్ ర్యాలీతో ముగించనుంది. ఈనెల 8, 9 తేదీల్లో అన్ని డివిజన్లను కవర్ చేస్తూ ఈ బైక్ ర్యాలీ జరగనుంది. దీని ముగింపు కార్యక్రమంలోనూ రేవంత్ రెడ్డి పాల్గొనే అవకాశం ఉందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ప్రచారంలోకి సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా దిగడం ద్వారా ప్రచారాన్ని పతాక స్థాయికి తీసుకుపోనున్నారని, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించి హామీలిచ్చి ప్రజల్లో నమ్మకాన్ని కలిగించనున్నారని తెలిపాయి. ముఖ్యమంత్రి ప్రచారానికి సంబంధించిన ఏర్పాట్లు, కార్యాచరణను సమీక్షించేందుకు మంత్రుల క్వార్టర్స్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ నేతృత్వంలో సోమవారం ఉదయం సమావేశం జరిగింది. ఇందులో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, పలువురు ఎమ్మెల్యేలు, డివిజన్ ఇన్‌చార్జులు పాల్గొన్నారు. సభ నిర్వహణ, రోడ్ షో ఏర్పాట్లపై సమీక్షించారు. మరోవైపు, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షీ నటరాజన్ సోమవారం ముఖ్య నాయకులతో టూరిజం ప్లాజాలో సమావేశమయ్యారు. ఇందులో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, డివిజన్ల వారీగా బాధ్యతలు చేపట్టిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు పాల్గొన్నారు. ప్రచారం, పోల్ మేనేజ్‌మెంట్‌కు సంబంధించి చర్చించారు.



## తమిళనాడు, బెంగాల్‌లో

# ఎస్ఐఆర్..

- మరో 10 రాష్ట్రాలు/యూటీల్లో కూడా..
- 4 నుంచి రెండో దశ ఓటర్ల జాబితా సవరణ
- సీఈసీ జ్ఞానేశ్‌కుమార్ వెల్లడి

**న్యూఢిల్లీ, అక్టోబరు 27:**
దేశవ్యాప్తంగా రెండో దశ 'ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)'ను చేపట్టనున్నట్లు ఎన్నికల సంఘం (ఈసీ) ప్రకటించింది. వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న తమిళనాడు, పశ్చిమబెంగాల్ సహా 12 రాష్ట్రాలు/కేంద్ర పాలిత ప్రాంతా(యూటీ)ల్లో ఈ ప్రక్రియను చేపట్టనున్నట్లు తెలిపింది. సోమవారం ఢిల్లీలో నిర్వహించిన మీడియా సమావేశంలో ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్‌కుమార్ ఈ విషయాన్ని వెల్లడించారు. తొలిదశలో బిహార్‌లో ఎస్ఐఆర్‌ను విజయవంతంగా పూర్తిచేశామన్నారు. నవంబరు 4 నుంచి డిసెంబరు 4 వరకు రెండో దశ ఎస్ఐఆర్ చేపడుతున్నట్లు తెలిపారు. డిసెంబరు 9న ముసాయిదా ఓటర్ల జాబితాను విడుదల చేస్తామన్నారు. తుది ఓటర్ల జాబితాను ఫిబ్రవరి 7న ప్రచురిస్తామని వెల్లడించారు.

## జూబ్లీహిల్స్‌లో బీజేపీ-మజ్లిస్ మధ్యే పోటీ

- కాంగ్రెస్ గెలిస్తే రాష్ట్రంలో రౌడీ రాజ్యమే..
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు ధ్వజం

**హైదరాబాద్, అక్టోబరు 27:**
జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీజేపీ-మజ్లిస్ మధ్యే పోటీ ఉంటుందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్‌రావు చెప్పారు. ఇక్కడి ఓటర్లు బీజేపీని గెలిపించకపోతే శాసనసభలో మజ్లిస్ సభ్యుల సంఖ్య 8 అవుతుందని అన్నారు. హైదరాబాద్‌లో మజ్లిసను అడ్డుకోవాలంటే బీజేపీ విజయం తప్పనిసరి అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను అమలు చేయలేకపోయిందని, కానీ జూబ్లీహిల్స్‌లో గెల్లిస్త ఆ పార్టీ 'ఆరు కొత్త గ్యారంటీలు' కొత్త మేనిఫెస్టోలా అమలవుతాయని ఎద్దేవా చేశారు. 'ఆ ఆరు గ్యారంటీలు ఏమిటంటే.. జంట నగరాల్లోని రౌడీ షీటర్లపై కేసుల ఎత్తివేత - వసూళ్లకు రౌడీ షీటర్లకు ప్రత్యేక లైసెన్సులు - బెదిరింపులు, దౌర్జన్యాలపై కేసులు నమోదు చేయకపోవడం - వయసు పైబడిన రౌడీ షీటర్లకు నెలకు రూ.50,000 పింఛన్ - రౌడీ షీటర్లకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు - భూకబ్జాలు, సెటిల్మెంట్లకు ప్రత్యేక లైసెన్స్ జారీ' అని రాంచందర్‌రావు తీవ్రంగా విమర్శించారు. సోమవారం ఆయన బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. అంతకుముందు జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రచార వ్యూహంపై కేంద్ర కిషన్‌రెడ్డితో కలిసి రాంచందర్‌రావు సమీక్ష నిర్వహించారు. నియోజకవర్గంలోని ఏడు డివిజన్‌లలో శక్తి కేంద్రాల వారీగా సీనియర్ నాయకులకు బాధ్యతలు అప్పగించారు.

### మహిళా అధికారులను వేధిస్తున్నమంత్రులను

## బర్తరఫ్ చేయాలి

- రాత్రిపూట ఇళ్లకు, ఆఫీసులకు పిలిపించి
- మంత్రులు వేధిస్తున్నట్లు ఆరోపణలున్నాయి
- దీనిపై విచారణ చేపట్టాలి: బండి సంజయ్

**కరీంనగర్, అక్టోబరు 27:**
రాష్ట్ర క్యాబినెట్‌లోని కొందరు మంత్రులు మహిళా అధికారులను రాత్రి పూట ఇళ్లకు, కార్యాలయాలకు పిలిపించుకొని వేధిస్తున్నారనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయని, దీనిపై పత్రికల్లో కథనాలు వస్తున్నాయని కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ పేర్కొన్నారు. మహిళా అధికారులను వేధిస్తున్న ఆ మంత్రులను బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ అంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే విచారణ జరిపించి, నివేదిక తెప్పించుకోవాలని కోరారు. కరీంనగర్‌లో బండి మీడియాతో మాట్లాడారు. ఇప్పటికే కాంగ్రెస్ పాలన అంటే మహిళలు అసహ్యించుకుంటున్నారని పేర్కొన్నారు. ఇచ్చిన హామీలన్నీ గాలికొదిలేశారని విమర్శించారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు అదుపు తప్పుతున్నాయని, పోలీసులపైనే దాడులు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తంచేశారు. మజ్లిసకు చెందిన రౌడీషీటర్లు పోలీసులను హత్య, హత్యాయత్నం చేసే స్థాయిలో పెట్రేగి పోతున్నారని.. అయినా కూడా కాంగ్రెస్ ప్రభుత్వం చేష్టలుడిగి



చూస్తోందని విమర్శించారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు అదుపులోకి రావాలంటే రౌడీషీటర్లపై యూపీ తరహాలో ఉక్కుపాదం మోపాలన్నారు. జూబ్లీహిల్స్‌లో ఒక వర్గం ఓట్ల కోసం మజ్లిస్ కాళ్లు పట్టుకునే స్థాయికి కాంగ్రెస్ దిగజారిపోయిందని విమర్శించారు. అప్పట్లో బీఆర్ఎస్ కూడా ఎన్నికల్లో గెలిచేందుకు కాళ్లు మొక్కే దుస్థితిలో ఉండిందని పేర్కొన్నారు. ఈ రెండు పార్టీలు అధికారంలో ఉన్నప్పుడల్లా మజ్లిసను పెంచి పోషిస్తున్నాయని విమర్శించారు. ఇకనైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఓట్ల రాజకీయాలు మానుకోవాలని, డీసీపీ చైతన్యపై హత్యాయత్నం చేసిన రౌడీషీటర్‌పై కఠినంగా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.

## తేమ ఎక్కువున్న పత్తిని కూడా సీసీఐ కొనాలి

### కేంద్ర జౌళిశాఖ మంత్రి గిరిరాజ్‌కు తుమ్మల లేఖ

**హైదరాబాద్, అక్టోబరు 27 :** ప్రస్తుత వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో తేమశాతం ఎక్కువగా ఉన్న పత్తిని కూడా సీసీఐ కేంద్రాల్లో కొనుగోలు చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు కేంద్ర జౌళిశాఖ మంత్రి గిరిరాజ్ సింగ్‌కు సోమవారం లేఖ రాశారు. అయితే కేంద్రం నుంచి అనుమతి వచ్చే రైతులు ప్రస్తుత నిబంధనలు పాటించాలని, పత్తిలో తేమ 12శాతం మించకుండా సీసీఐ కొను గోలు కేంద్రాలకు తీసుకువెళ్లాలని సూచిం చారు. పత్తి రైతులకు గరిష్ట మద్దతు ధర అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తున్నదన్నారు.

# ముంచుకొస్తున్న మొంథా హై అలర్ట్

- నేడు తీవ్ర తుఫాన్‌గా మార్పు..
- వాతావరణ శాఖ రెడ్ మెసేజ్ జారీ
- తీరం వెంబడి పూర్తి స్థాయి అప్రమత్తత
- 17 కిలోమీటర్ల వేగంతో కదులుతూ కోస్తా వైపు
- నేటి రాత్రికి కాకినాడ-యానాం మధ్య తీరంపైకి!
- ఆ సమయంలో 100 కి.మీ. వేగంతో గాలులు
- గుంటూరు-కృష్ణాలపైనా తీవ్ర ప్రభావం ఉండే వీలు
- తీరం దాటే వేళ మధ్య కోస్తాలో కుంభవృష్టి
- తుఫాన్ ప్రభావంతో రాష్ట్రమంతా వర్షాలు
- భారీ సంఖ్యలో రైళ్లు, విమాన సర్వీసుల రద్దు
- తీరంలో ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ మోహరింపు





'మొంథా' తుఫాన్ ముంచుకొస్తోంది. సోమవారం ఉదయం నుంచి గంటకు 17 కిలోమీటర్ల వేగంతో కోస్తా వైపు పయనిస్తోంది. తుఫాన్ ప్రభావంతో రాష్ట్రంలోని పలు జిల్లాలు తడిసి ముద్దవుతున్నాయి. తీవ్ర ముప్పును సూచిస్తూ తీరమంతటా వాతావరణశాఖ రెడ్ మెసేజ్‌ను జారీ చేసింది. తీర ప్రాంతాల్లో రోజంతా వర్షాలు పడుతూనే ఉన్నాయి. దక్షిణ, ఉత్తర కోస్తాల్లో సముద్రం అల్లకల్లోలంగా మారింది. సముద్రం ముందుకు వస్తుండటంతో పర్యాటకులను, మత్స్యకారులను అధికారులు అప్రమత్తం చేశారు. సోమవారం సాయంత్రానికి తుఫాన్ చెన్నైకి 420 కిలోమీటర్లు తూర్పుగా, కాకినాడకు 450 కిలోమీటర్లు దక్షిణ ఆగ్నేయంగా, విశాఖపట్నానికి 500 కిలోమీటర్లు దక్షిణ ఆగ్నేయంగా పశ్చిమ మధ్య, నైరుతి బంగాళాఖాతంలో కేంద్రీకృతమై ఉంది. ఇది ఉత్తర వాయవ్యంగా పయనించి మంగళవారం ఉదయానికి తీవ్ర తుఫాన్‌గా బలపడి, కోస్తాంధ్రకు దగ్గరగా రానుంది. అదేదిశలో పయనించి మంగళవారం రాత్రికి మచిలీపట్నం-విజయనగరం మధ్య కాకినాడ వద్ద తీరం దాటుతుందని భారత వాతావరణ శాఖ, రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపాయి. అయితే కాకినాడ-యానాం మధ్య తీరం దాటే అవకాశం ఉందని ఇస్రో వాతావరణ నిపుణుడు వెల్లడించారు.

తుఫాను ప్రభావంతో సోమవారం మధ్యాహ్నం నుంచి గాలులు గంటకు 45 నుంచి 55 కిలోమీటర్లు, అప్పుడప్పుడు 65 కిమీ వేగంతో వీస్తున్నాయి. తుఫాను తీరం దిశగా వచ్చే క్రమంలో మంగళవారం ఉదయం నుంచి గంటకు 60 నుంచి 70 కిలోమీటర్లు, సాయంత్రం నుంచి గంటకు 90 నుంచి 100- 110 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయి. మంగళవారం సాయంత్రం తుఫాన్ తీరందాటే సమయంలో మధ్య కోస్తా జిల్లాల్లో కుంభవృష్టికి అవకాశం ఉందని ఇస్రో వాతావరణ నిపుణుడు అంచనా వేశారు.

పశ్చిమ గోదావరి, ఏలూరు, కృష్ణా, గుంటూరు, బాపట్ల, ప్రకాశం జిల్లాల్లో అత్యంత భారీవర్షాలు కురుస్తాయని హెచ్చరించారు. ఎక్కువగా కృష్ణా, గుంటూరు జిల్లాలపై ప్రభావం ఉంటుందని, దీనికి అనుగుణంగా యంత్రాంగం జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కోస్తాలో మిగిలిన జిల్లాల్లో భారీ నుంచి అతిభారీవర్షాలు కురుస్తాయని తెలిపారు.

# బయ్యారంలో హనుమాన్ మాలధారణ స్వీకరించిన భక్తులు



**బయ్యారం,తోవ్వ,అక్టోబర్ 27**
బయ్యారం మండల కేంద్రంలోని శ్రీ కోదండరామదేవాలయంలో ఆలయ ప్రధాన అర్చకులు సుదర్శన చార్యులు ఆధ్వర్యంలో మండలంలోని హనుమాన్ భక్తులు స్వామి వారి మాల ధారణ సోమవారం స్వీకరించారు.ఈ సందర్భంగా అర్చకులు సుదర్శన చార్యులు మాట్లాడుతు హనుమాన్ దీక్ష చేస్తూ పల్లెల్లో ఆధ్యాత్మికత వెల్లువిరుస్తుందన్నారు.ఆంజనేయస్వామి పై భక్తి తో భక్తులు పెద్ద సంఖ్యలో దీక్ష స్వీకరిస్తున్నారన్నారు. హనుమాన్ దీక్షను భక్తులు వీలును బట్టి మండల కాలం 41 రోజులు,అర్ధ మండల కాలం 21 రోజులు,పావు మండల కాలం 11 రోజులు ఇలా మాల ధరిస్తున్నారన్నారు.

**ఆరోగ్యానికి ఎంతో మేలు...దారావత్ నాగు.**
హనుమాన్ దీక్ష ఆధ్యాత్మిక భావాలను పెంపొందించడంతో పాటు ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుందనీ దారావత్ నాగు అన్నారు.చన్నీటి స్నానంతో రోగాలు దూరమవుతాయని, చెప్పులు లేకుండా నడవడంతో రక్తప్రసరణ మెరుగవుతుంది.ఏకభుక్తంతో శరీర ఆకృతిమారిపోయి సాత్విక ఆహారంతో రోగాలు దరిచేరవు.నేలపై నిద్రించడంతో వెన్నునొప్పి లాంటివి దూరమవుతాయి.నుదుటిపై చందనం ధరించడం ద్వారా నుదిటి మధ్యభాగంలో అతి సున్నితమైన నరాలకు చల్లదనాన్ని ఇస్తుందనీ గురు స్వామి బానోత్ నరేష్ అన్నారు.

# రహదారిపై గుంతలు.. రాకపోకలకు ఇబ్బందులు..

**- వాహనదారులకు తప్పని తిప్పలు.. - పట్టించుకునే నాధుడే కరువు..**





**తొవ్వ,కేసముద్రం,అక్టోబర్ 27:**
రహదారిపై గుంతలు రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితి చాలా అధ్వానంగా మారింది. కేసముద్రం మండలంలోని కల్వల నుండి వయా నారాయణపురం ఇనుగుర్తి మండలం చిన్న ముప్పారం గ్రామానికి వెళ్లే ఆర్ అండ్ బి రోడ్డు ఇటీవల జాతీయ రహదారి నిర్మాణం చేపడుతున్న తరుణంలో అధిక లోడుతో లారీలు నడుస్తున్న నేపథ్యంలో ఎక్కడికక్కడ గోతులతో గుంతలు ఉండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. రాత్రి వేళలో ప్రమాదాలు పొంచి ఉన్నాయి. రహదారికి కనీస మరమ్మతులు కూడా చేయలేని దుస్థితిలో అధికారులు ఉండడం పట్ల స్థానిక ప్రజలు మండిపడుతున్నారు. ఇది ఇలా ఉండగా దుమ్ముదులితో ద్విచక్ర వాహనదారులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. చినుకు పడితే చాలు రోడ్లపై నరకయాతన తప్పదని స్థానికులు వాపోతున్నారు. ఈ రోడ్డులో వాహనదారులు ప్రయాణం చేయాలంటే గజ గజ వణుకుతూ ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది. ఇప్పటికైనా అధికారులు పాలకులు పట్టించుకోని గుంతలను మరమ్మత్తులు చేపట్టి రోడ్డు నిర్మాణం చేపట్టాలని స్థానిక ప్రజలు వేడుకుంటున్నారు ఈ రహదారి పూర్తిస్థాయిలో దెబ్బతిన్న కూడా స్థానిక ప్రజా ప్రతినిధులు నాయకులు ఉత్సవ విగ్రహాల వలె చూస్తున్నారు తప్ప చర్యలు తీసుకోకపోవడం లేదని స్థానికులు బహిరంగంగానే విమర్శిస్తున్నారు రోడ్డుపై వాహనదారులు నరకయాతన పడుతున్న పట్టించుకోరా అంటూ పాలకులపై ప్రజలు మండిపడుతున్నారు ఇప్పటికైనా ఉన్నతాధికారుల స్పందించి రోడ్డు మరమ్మతు పనులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# ముదిరెడ్డి చెరువును పరిశీలిస్తున్న ఎంపీడీవో బాల శంకర్ ఏఈ ఇరిగేషన్ శ్రీ వాణి



**తొవ్వ, ప్రతినిధి, ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 27**
మంచాల మండలంలో ఆరుట్ల గ్రామంలో ముదిరెడ్డి చెరువు ను పరిశీలిస్తున్న స్పెషలాఫీసర్ ఎండిఓ బాల శంకర్ ఇరిగేషన్ ఏఈ శ్రీ వాణి వీరి దృష్టికి ప్రజా సంఘాల అధ్యక్షుడు కంబాలపల్లి భాస్కర్ రైతు సంఘం నాయకుడు చిందం శ్రీశైలం ఈ చెరువు కట్ట అక్కడ పగుళ్లు వచ్చి డేంజర్ జోన్ లో ఉన్నది సార్ అని చెప్పినారు తక్షణమే స్పందించిన స్పెషల్ ఆఫీసర్ ఎం డి ఓ బాల శంకర్ ఏఈ శ్రీ వాణి చెరువు కట్ట వెడల్పు చేసి కట్ట కింద చెట్లను ఈజీఎస్ ఉపాధి హామీ ద్వారా తొలగించి కొత్తగా ఈత చెట్లు పెట్టి గౌడ్స్ కు ఉపాధి కల్పించాలని అందరికీ పడమటి చెరువు నాటకం చెరువు కట్టలకు ఈత చెట్లు నాటితే ప్రజల ఆరోగ్య రీత్యా పాటు గౌడ్స్ ఉపాధి దొరుకుతుందని ఎంపీడీవోకుతెలపడం జరిగింది తప్పకుండా ఉపాధి హామీ పథకం కింద ప్రజలకు పనులు కల్పించి అలాగే ఎక్కడెక్కడ డ్యామేజ్ ఉందో మరమ్మతులు చేస్తామని హామీ ఇచ్చారు ఇట్టి కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకుడు కంబాలపల్లి భాస్కర్ రైతు సంఘం నాయకుడు చిందం శ్రీశైలం ప్రజా గళం దామర భూపాల్ పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**తొర్రూరు ఏపీఎం సునీత**

**మడిపల్లి గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం**



**తొవ్వ,తొర్రూరు అక్టోబర్ 27**
మడిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన అవని రైతు నేస్తం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తొర్రూరు మండల ఏపీఎం సునీత అన్నారు. సోమవారం మండలంలోని మడిపల్లి గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏపీఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏపీఎం సునీత మాట్లాడుతూ రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండేందుకే మండల సమాఖ్య ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందని అన్నారు. ప్రతి ఒక రైతు క్రమశిక్షణతో నిబంధనలకు అనుగుణంగా ధాన్యాన్ని అధికారులు కొనుగోలు చేస్తారని అన్నారు. వరి ధాన్యం పరంగా ఎవరికి ఎలాంటి సమస్యలు ఉన్న అధికారులపై దురుసుతనంతో ప్రవర్తించకుండా సమన్వయం పాటించి ధాన్యాన్ని కొనుగోలు చేసే విధంగా సహకరించాలని రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో మడిపల్లి గ్రామ మాజీ ఉపసర్పంచ్ నల్లూరి రామలింగం, నలుగురికి సేవ చేయాలనుకునే సేవా తత్పరుడు, రైతు రావుల అనిల్ రెడ్డి, సీసీ దద్దు మహేందర్, చైర్ పర్సన్ లక్ష్మి, ఎఫ్.పి.సి సి.ఈ.ఓ, ఏ.ఈ.ఓ, మదర్ తెరిసా మండల సమాఖ్య అధ్యక్షురాలు కనుక మహాలక్ష్మి, విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్ (వివోఏ) వనిత, మహిళా సంఘం సభ్యులు గ్రామ రైతులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ రాష్ట్రస్థాయి సదస్సులో పాల్గొన్న రామన్నపేట నేతలు



**యాదాద్రి జిల్లా: రామన్నపేట: తొవ్వ ప్రతినిధిబీ అక్టోబర్ 27**
బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర స్థాయి మైనార్టీ సమావేశం శంషాబాద్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమ లో బిఆర్ఎస్ ఉమ్మడి నల్లగొండ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు, మాజీ జిల్లా మైనార్టీ ప్రధాన కార్యదర్శి, షేక్ చాంద్ ,రామన్నపేట మాజీ ఎంపీటీసీ కో ఆప్షన్ నెంబర్ ఎండి ఆమెన్ ఎండి ఆమేర్ చిట్యాల మాజీఎంపీటీసీ కోఆప్షన్ నెంబర్ షేక్ మోజిన్ భాయ్, నార్కెట్పల్లి మాజీ ఎంపీటీసీ నెంబర్ ఎండి వాజిద్ అలీ భాయ్ మరియు సయ్యద్ రెహమాన్ పాల్గొన్నారు.

# సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మాజీ దళనేత అశోక్‌కు మాతృవియోగం

**- ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సుమన్ రెడ్డి పరామర్శ**

**బయ్యారం,తోవ్వ,అక్టోబర్ 27.**



మండలంలోని రామచంద్రపురం గ్రామంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ మాజీ దళనేత రాష్ట్ర కార్యదర్శి కుర్సం అశోక్ మాతృమూర్తి కుర్సం సోమక్క (89) సోమవారం అనారోగ్యంతో మృతి చెందారు.మరణవార్త తెలుసుకున్న బయ్యారం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సంకపల్లి సుమన్ రెడ్డి ఇతర సభ్యులు వారి కుటుంబాన్ని పరామర్శించి కుర్సం. సోమక్క పార్థివదేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం వారి కుటుం బ సభ్యులకు మనోధైర్యం కల్పించారు.మృతురాలికి ముగ్గురు కుమారులు, ఒక కూతురు సీతారాములు,ఎర్రయ్య,ఎర్రమ్మ ఉన్నట్లు తెలిపారు. మండలంలో పలువురు రాజకీయ నాయకులు, శ్రేయోభిలాషులు వారి కుటుంబాన్ని పరామర్శించారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు సంపత్ యాదవ్,నాయిని ఇంద్రారెడ్డి,వెంకట్రామ్,స్వామి,ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# బయ్యారం ఎంపీడీవోగా దీపిక బాధ్యతలు స్వీకరణ

**బయ్యారం,తోవ్వ,అక్టోబర్ 27**



మండలంలో గతంలో ఎంపీడీవోగా పని చేసిన విజయలక్ష్మి ఖమ్మం జిల్లా కు బదిలీపై వెళ్లడంతో,ఆ స్థానంలో ఎర్రబోలు దీపిక బయ్యారం మండల ఎంపీడీవోగా బాధ్యతలను సోమవారం స్వీకరించారు.ఇటీవల విడుదల చేసిన గ్రూప్ వన్ ఫలితాల్లో రాష్ట్రంలో 682 ర్యాంకు సాధించి ఎంపీడీవోగా ఉద్యోగ నియామకం పొందారు.ఇటీవల శిక్షణ పూర్తి చేసుకొని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఉత్తర్వుల మేరకు బయ్యారం ఎంపీడీవో గా బాధ్యతలు స్వీకరించినట్లు తెలిపారు.వీరి స్వస్థలం ఖమ్మం జిల్లా ముది గొండ మండలం మాదాపురం గ్రామానికి చెందినవారుగా తెలిపారు.

# కొత్తకొండ చిలకమ్మ కు నివాళులర్పించిన గోపా డివిజన్ అధ్యక్షులు సమ్మి గౌడ్ చిలువేరు



**తొవ్వ,కేసముద్రం ,అక్టోబర్ 27:**
కేసముద్రం మున్సిపాలిటీ కేసముద్రం స్టేషన్ మార్కెట్ బజార్ లోని వికాస్ ఫ్యాన్సీ క్లాస్ స్టోర్ యజమాని కొత్తకొండ యాదగిరి ,వీరస్వామి సాగర్,రమేష్,శ్రీనివాస్‌ల మాతృమూర్తి ఇటీవల అనారోగ్యంతో మరణించగా విషయం తెలిసిన వెంటనే వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి చిలకమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పించారు కాంగ్రెస్ మండల నాయకులు సమ్మిగౌడ్ ఫౌండేషన్ అధినేత చిలువేరు సమ్మయ్య గౌడ్.అనంతరం వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని కోరుకుంటూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఈ కార్యక్రమంలో సమ్మి గౌడ్ వెంట శ్రావణ్, అవినాష్,ఆకాష్, విద్యాధర్, కళాధర్, మనోజ్,భాను ప్రకాష్, అమర్ తదితరులు ఉన్నారు.

# కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన

**కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా ప్రవీణ్ నాయక్**



**బయ్యారం,తోవ్వ,అక్టోబర్ 27**
బయ్యారం మండలం కొత్తపేట-గంధంపల్లి గ్రామంలో మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ ఎంపీ 5 లక్షల నిధులతో ముత్యాలమ్మ గుడి కమ్యూనిటీ హాల్ మంజూరు చేశారు.ఈ నూతన గుడి కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి భూక్యా ప్రవీణ్ నాయక్ సోమవారం శంకుస్థాపన చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ ఇల్లందు శాసన సభ్యులు కోరం కనకయ్య సహకారంతో కమ్యూనిటీ హాల్ మంజూరు చేసిన ఎంపీ పోరిక బలరాం నాయక్‌కి గ్రామస్తుల తరుపున కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తామని,కమ్యూనిటీ హాల్ కు చెందిన నిధులు దగ్గరుండి మంజూరు చేయించిన ఎమ్మెల్యే కి గ్రామస్తులం దరూ కృతజ్ఞ తలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు కారుపోతుల రామ్మూర్తి,తీగల వెంకటయ్య,బుర్ర శంకర్,చింతలూరు భాస్కర్,శీలం రంగపతి,పసుపులేటి సతీష్,తనకంటి రామాచారి తదితరులు పాల్గొన్నారు.

# గవాయి పై దాడిని ఖండిస్తూ చేపడుతున్న నిరసన ర్యాలీని జయప్రదం చేయండి..

## ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కొమ్ము నాగరాజు

**తొవ్వ,కేసముద్రం, అక్టోబర్ 27:** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సిజెఐ గవాయి పై దాడిని ఖండిస్తూ చేపడుతున్న నిరసన ర్యాలీని జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కొమ్ము నాగరాజు పిలుపునిచ్చారు. సోమవారం ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని పూలే సెంటర్లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఎస్పి జాతీయ నాయకులు ముమ్మడి వరకు చిన్న సుబ్బారావు మాదిగ పాల్గొని మాట్లాడుతూ నవంబర్ ఒకటో తారీకు హైదరాబాదులో మందకృష్ణ మాదిగ నాయకత్వంలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సిజెఐ దాడిని నిరసిస్తూ నిరసన రాలే లక్ష మందితో చేపట్టడం జరుగుతుందని ఈ ర్యాలీకి కేసముద్రం మండలంలోని ఆయా గ్రామాల దళితులు గిరిజనులు మేధావులు అందరూ పాల్గొని ర్యాలీని విజయవంతం చేయాలని అన్నారు. న్యాయమూర్తి పైన బూటు విసరిన లాయర్ ను తక్షణమే అరెస్ట్ చేసి కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి జిల్లా కన్వీనర్ కందిపాటి బిక్షపతి , విహెచ్పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలేపాక శంకర్ , ఎమ్మార్పీఎస్ మండల కో ఇన్చార్జ్ జల్లంపల్లి శ్రీకాంత్, ఎమ్మార్పీఎస్ టౌన్ నాయకులు



ఏర్పుల మహేష్ ,ఈదురు సామెల్, మండల నాయకురాలు కొమ్ము రమాదేవి, ఎమ్మార్పీఎస్ నాయకులు జల్లంపల్లి శ్రీను ,బెల్లంపల్లి బిక్షపతి ,గుండె యాకన్న, జల్లంపల్లిసురేష్ ,జల్లంపల్లి సిద్దు, కొంగరి వేణు, సుంచుసాయితేజ్,భానోత్ వెంకన్న ,తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# జాటోత్ భాస్కర్ పార్థివ దేహానికినివాళులర్పించిన ఎమ్మెల్యే మురళీనాయక్



**తొవ్వ,కేసముద్రం,అక్టోబర్ 27 :**

కేసముద్రం మండల కేంద్రంలోని కాట్రపల్లి గ్రామపంచాయతీ శివారు భవాని గడ్డ తండాలోని జిల్లెల్ల తండాకు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ వార్డు నెంబర్ జాటోత్ చంద్రు నాయక్ కుమారుడు జాటోత్ భాస్కర్ అనారోగ్యంతో మరణించగా.. విషయం తెలుసుకున్న మహబూబాబాద్ శాసనసభ్యులు భూక్య మురళీనాయక్ సోమవారం మృతుడి స్వగృహానికి వెళ్లి వారి పార్థివ దేహానికి నివాళులు అర్పించారు..ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యాన్ని ఇచ్చారు..అలాగే జాటోత్ భాస్కర్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్నికోరుకున్నారు.ఎమ్మెల్యే మురళీ నాయక్ వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, టీపీసీసీ సభ్యులు గుగులోత్ దశ్రు నాయక్, పాల్వాయి, వెంకట్ రెడ్డి, సిరికొండ మల్లయ్య, బూర బిక్షపతి, చాగంటి యాదగిరి కాంగ్రెస్, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు జల్లే యాకాంబరం, ఉపాధ్యక్షులు పుట్ట ప్రభాకర్, మండల ఉపాధ్యక్షులు, జాటోత్ లక్ష్మణ్, అడప రవీందర్ ధరావత్ రాజు, శీలం యాదగిరి తండా వాసులు, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు సెంటర్ల ఇంచార్జ్‌లకు శిక్షణ





**తొవ్వ,కేసముద్రం,అక్టోబర్ 27:** మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కేసముద్రం రైతు వేదిక యందు వ్యవసాయ శాఖ రెవెన్యూ శాఖ, సహకార శాఖ, పంచాయత్ రాజ్ శాఖ మరియు పోలీస్ శాఖల ఆధ్వర్యంలో ఈ వానాకాలం 2025 సీజన్ గాను వరి ధాన్యం కొనుగోలు పై మండలంలోని కొనుగోలు సెంటర్ ఇన్చార్జి లకు హార్వెస్టర్ల యజమానులకు నాణ్యత ప్రమాణాల మీద రైతుకు మద్దతు ధర పొందే విషయంలో శిక్షణ కార్యక్రమం ఇవ్వడం జరిగింది. ప్రభుత్వం వరి పంటకు 2025 26 వానకాలం సీసన్ గాను గ్రేడ్ ఏ రకానికి 2389 రూపాయలు అదేవిధంగా సాధారణ రకానికి 2369 క్వింటల్ కు ప్రకటించడం జరిగింది.

ప్రభుత్వం సన్నధాన్యానికి మద్దతు ధరతో పాటు కింటాకు 500 రూపాయలు బోనస్ ఇస్తున్నందున రైతులు ధాన్యానికి కొనుగోలు సెంటర్కు తీసుకువచ్చే ముందు 17 శాతం లోపు తేమ ఉండేటట్టుగా చూసుకోవాలని రైతులు వారి చెలక వద్దనే కోసినటువంటి ధాన్యానికి, తూర్పాలు పట్టుకొని మట్టి పెల్లలు,చెత్తాచెదారం లేకుండా 17% లోపు తేమ ఉండేటట్టు చూసుకున్న తర్వాత మాత్రమే ధాన్యం కొనుగోలు సెంటర్కు తీసుకురావాలని మండల వ్యవసాయ అధికారి బి. వెంకన్న, కేసముద్రం తాహ సిల్దార్ తెలిపారు. ధాన్యం కొనుగోలు సెంటర్లో కావలసినటువంటి గన్ని బ్యాగులు, తార్పల్లి సీట్లు మాయిచ్చర్ మిషన్లు, ఎలక్ట్రిసిటీ, నీతి వసతి మైంటైన్ చేయాలని కేసముద్రం తాహసిల్దార్ వివేక్ సొసైటీ సీఈఓ లకు తెలియజేయడం జరిగింది. హార్వెస్టర్ యజమానులు పంట కోత చేసే ముందు హార్వెస్టర్ ఫ్యాన్ స్పీడు 18 నుంచి 20 ఆర్పిఎం ఉండేటట్లు చూసుకోవాలని , ఎట్టి పరిస్థితిలో పచ్చిగా ఉన్నప్పుడు వరి కోతలు చేపట్ట రాదని వారు తెలియజేశారు. కేసముద్రం ఎంపీడీవో క్రాంతి మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలను రైతులు పాటించి ధాన్యము కొనుగోలు సెంటర్ కు వచ్చే విధంగా సెంటర్ ఇన్చార్జిలు మరియు జిపిఓ లు వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులకు విరివిగా తెలియజే యాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండలములోని పిఏసిఎస్,సీఈఓస్, ధాన్యం కొనుగోలు సెంటర్ ఇన్చార్జీలు, జిపిఓలు వ్యవసాయ విస్తరణ అధికారులు, హార్వెస్టర్ యజమానులు పాల్గొన్నారు.

# సామాజిక సేవ ద్వారానే మన వ్యక్తిత్వ అభివృద్ధి సాధ్యం




**యాదాద్రి జిల్లా: రామన్నపేట: తొవ్వ ప్రతినిధిబీ అక్టోబర్ 27** రామన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో సోమవారం సిరిపురం ఎల్లంకిలలో 7 రోజులు నిర్వహిస్తున్న జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరం ప్రారంభ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మహాత్మా గాంధీ యూనివర్సిటీ జాతీయ సేవా పథకం కోఆర్డినేటర్ ప్రొఫెసర్ పి మద్దిలేటి మాట్లాడుతూ, విద్యార్థులు సమాజ సేవ చేస్తూనే తమ వ్యక్తిత్వ అభివృద్ధిని సాధించుకోవచ్చు అన్నారు,మన ద్వారా కొంతవరకైనా సమాజంలో మార్పు రావడానికి కృషి చేయాలని, అన్ని విషయాల్లో విశ్వశక్తిగా భారతదేశం ఎదగాలని ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం జాతీయ సేవా పథకాన్ని ప్రారంభించిందని, ఏ దేశంలో లేనంత మహానుభావులు ఒక భారతదేశంలోనే ఉన్నారని వారి ఆశయ సాధనకు వాలంటీర్లు కృషి చేయాలన్నారు. మాకోసం కాదు మీకోసం అనే నినాదంతో జాతీయ సేవా పథకం 7 రోజుల కార్యక్రమాన్ని ఆయన ఈరోజు ప్రారంభించారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రహత్ ఖానం మాట్లాడుతూ, వాలంటీర్లు సామాజిక సేవ ద్వారా సమాజ అవగాహన, క్రమశిక్షణ బాధ్యతాయుత ప్రవర్తనకు అవకాశం ఉంటుందని , నేటి యువతీ రేపటి నవసమాజ నిర్మానానికి కారకులు కావాలని, అందుకు ప్రతి ఒక్క వాలంటీర్ ఒక సైనికుడుగా తయారు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ సేవా పథకం ప్రోగ్రామ్ అధికారులు ఎం. అనిత, టి. శ్రీనివాసులు వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి. వెంకటేశ్వర్లు,అకడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ జెసి బాబు, డాక్టర్ కిషన్, డాక్టర్ వెంకట్ గౌడ్, డాక్టర్ నీలిమ, డాక్టర్ సునిత, డాక్టర్ బ్రహ్మం,ఏవో కరుణాకర్, అమర్, నరేష్, ఆంజనేయులు, రాధిక, రవి. తదితర బోధన బోధనేతర సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# పోలీసు అమరవీరుల స్మారక దినోత్సవం, సైకిల్ ర్యాలీ



**యాదాద్రి జిల్లా: రామన్నపేట: తొవ్వ ప్రతినిధి అక్టోబర్ 27** పోలీసు అమరవీరుల స్మారక ఉత్సవాల సందర్భంగా రామన్నపేట మండలం లో సోమవారం సైకిల్ ర్యాలీ నిర్వహించారు. పోలీసు స్టేషన్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు నిర్వహించి ,ప్రజలకు అమరవీరుల సేవల గురించి, వారు చేసిన త్యాగము గురించి పోలీసు సంస్కరణల గురించి ప్రజలకు , పోలీసు వారికీ ఉన్న సంబంధాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమం లో సీఐ ఎన్. వెంకటేశ్వర్లు, ఎస్సై డి.నాగరాజు, ఏఎస్ఐ సురేందర్, సిబ్బంది రాంబాబు, కమలాకర్, స్వామి, లింగస్వామి, కవిత, రామన్నపేట మండల నాయకులు అక్రమ్, పృథ్వీ మరియు జూనియర్ కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యుత్ ఘాతంతో రెండు గేదెలు మృతి



**యాదాద్రి జిల్లా: రామన్నపేట: తొవ్వ ప్రతినిధి: అక్టోబర్ 27** రామన్నపేట మండలంలోని కక్కిరేణి గ్రామానికి చెందిన కన్నెబోయిన నరసింహ తండ్రి శంకరయ్య మధ్యాహ్నం పశువులను మెపుతున్న సందర్భంలో తెగిపడిన తీగలకు 2 గేదలు తాకడంతో అక్కడికక్కడే రెండు మృతి చెందాయి. గేదెలు ఖరీదు దాదాపు లక్ష ఇరువది వేల రూపాయల విలువ గల పాడి గేదెలు కళ్ళముందే విద్యుత్ ఘాతంతో చనిపోవడంతో రైతు కన్నీరు పెట్టుకున్నాడు. విద్యుత్ అధికారులు తక్షణమే స్పందించి గేదెలకు నష్టపరిహారం కల్పించాలని పలువురు అధికారులను విజ్ఞప్తి చేశారు.

# మునిపంపులలో ఆరవ రోజుకు చేరిన ఉచిత కంటివైద్యశిబిరం



**యాదాద్రి జిల్లా: రామన్నపేట: తోవ్వ ప్రతినిధి: అక్టోబర్ 27** రామన్నపేట మండల పరిధిలోని మునిపంపులలో గ్రామనికిచెందిన, దేవిరెడ్డిసావిత్రమ్మ కూమారుడు, ఎన్ ఆర్ ఐ, దేవి రెడ్డి వీరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరం సోమవారం ఆరవ రోజుకుచేరుకుంది,ఆపరేషన్లు, ఓపి సేవలు, బాచుపల్లి, తుర్కపల్లి, సూరారం, కుంకుడుపాముల గ్రామ ప్రజలు వినియోగించు కున్నిరు, 170 మందికి అద్దాలు అందజేశారు. 18 మందికి ఆపరేషన్ చేశారు. ఈఉచిత కంటి వైద్య శిబిరానికివిచ్చేసినపేషెంట్లకు మధ్యాహ్నం అల్పాహారం పులిహోర, వాటర్ బాటిల్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కోఆర్డినేటర్ తోలుపునూరు చంద్రశేఖర్ మాట్లాడుతూ రేపటితో ఓపి సేవలు కంటి పరీక్షలు ముగియడం జరుగుతుందాని, 30వ తేది వరకు ఆపరేషన్ జరుగుతూ ఉంటాయాని, ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వాలేంటర్లు,బొడ్డుపల్లి వెంకటేశం, గంటపాక శివ, తుర్కపల్లి నరేష్, ఆదిత్య, గిరిబాబు, సందీప్, సాయి, పవన్, అరుణ్, మచ్చ గిరి తదితరులు పాల్గొన్నారు.

# బాలికల బాత్రూంలో రహస్య వీడియో కెమెరాలు..

కరీంనగర్ జిల్లా కురిక్యాల ప్రభుత్వ పాఠశాలలో బాలికల బాత్రూంలో రహస్య కెమెరాను అమర్చిన ఘటన కలకలం రేపింది. పాఠశాల అటెండర్ యాకూబ్ ఈ కెమెరాను పెట్టి, వీడియోలు రికార్డ్ చేస్తున్నట్లు సమాచారం. బాలికలు గుర్తించి ఫిర్యాదు చేయడంతో పోలీసులు కెమెరాను స్వాధీనం చేసుకుని, పరారీలో ఉన్న యాకూబ్ కోసం గాలిస్తున్నారు. ఈ ఘటనతో విద్యార్థినుల భద్రతపై ఆందోళన వ్యక్తమవుతోంది.



# నవంబర్ 8న రామన్నపేటలో సిఐటియు 4వ జిల్లా మహాసభలు




**యాదాద్రి జిల్లా: రామన్నపేట: తొవ్వ ప్రతినిధి :అక్టోబర్ 27**
నవంబర్ 8న రామన్నపేటలో జరిగే సిఐటియు 4 వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ రామన్నపేట మండల కేంద్రంలో సిఐటియు జిల్లా 4 వ మహాసభల కరపత్రాలను పలు రంగాల కార్మిక నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గొరిగే సోములు పాల్గొని మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అనుసరిస్తున్న విధానాల మూలంగా శ్రామిక వర్గం ఎదుర్కొంటున్న సవాలను చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని సంపద సృష్టి కారకులైన కార్మిక వర్గం హక్కులను కాలరాస్తూ కార్పొరేట్ ప్రయోజనం కోసం దేశ స్వాతంత్రానికి పూర్వ నుండి కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడులను కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చి కార్మికుల యూనియన్ ఏర్పాటు చేసే హక్కును కూడా ప్రశ్నార్థకంగా మారుస్తూ ఎనిమిది గంటల పనిని 12 గంటలకు పెంచుతూ నష్టం చేసి అనేక అంశాలపై చర్చించి భవిష్యత్ లో కార్మిక వర్గ పక్షాన అనేక రంగాలను కలుపుకొని పోరాటాలు నిర్వహించుటకు జరిగే ఈ మహాసభలను పలు రంగలా కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి నకిరేకంటి రాము, రాష్ట్ర కమిటీ సభ్యులు బందెల భిక్షం, రోడ్డు ట్రాన్స్ పోర్ట్ డ్రైవర్స్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు అప్పం సురేందర్, భవన కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వంగాల మారయ్య, హామాలి కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బూడిద బిక్షం , భవన కార్మిక సంఘం మండల కార్యదర్శి బుడ్డ ప్రసాద్, నాయకులు వేముల సైదులు, కన్నెబోయిన నరసింహ, కట్ట కిష్టయ్య, గాదె చంద్రయ్య, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

### రైతుల నష్టాలను ఆపాలని తహసీల్దార్‌కి వినతిపత్రం అందజేసిన

## అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు




**తొవ్వ, దంతాలపల్లి, అక్టోబర్. 27**
దంతాలపల్లి మండల తాసిల్దార్‌కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. మండలంలోని రైతులు తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయారు. వ్యవసాయ ఖర్చులు ఆకాశాన్నంటగా, గిట్టుబాటు ధరలు లేకపోవడంతో రైతులు భారీగా నష్టపోతున్నారు. యాసంగి పంటకు ఇప్పటివరకు బోనస్ ఇవ్వకపోవడం, వాతావరణం అనుకూలంగా లేకపోవడం వల్ల పంటలు వరదలకు గురవుతున్నాయి. ఈ నేపథ్యంలో లిలిఅఖిల భారత రైతు కూలి సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు లిఊడుగుల లింగన్న డివిజన్ అధ్యక్షులు చిర్ర యాకన్నలులి గారు దంతాలపల్లి మండల తహసీల్దార్ గారిని కలిసి వినతి పత్రం సమర్పించి, ప్రభుత్వాన్ని తీవ్రంగా డిమాండ్ చేశారు. అన్ని రకాల పంటలకు గిట్టుబాటు ధర – కనీస మద్దతు ధర వర్తింపజేయాలిలి: ప్రభుత్వం ప్రకటించిన **MSP**ను అక్షరాలా అమలు చేయాలి. రైతులు నష్టపోకుండా సరైన ధర లభించేలా చూడాలి. ప్రభుత్వమే అన్ని రకాల పంటలను కొనుగోలు చేయాలిలి: మార్కెట్‌లో ధరలు పడిపోతున్నాయి. ప్రభుత్వమే ముందుకు వచ్చి అన్ని పంటలను **MSP**తో కొనుగోలు చేయాలి.వెంటనే వడ్ల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలిలిలి: గ్రామ స్థాయిలో వరి కొనుగోలు కేంద్రాలు లేకపోవడం వల్ల రైతులు ఇబ్బంది పడుతున్నారు. వెంటనే ఏర్పాటు చేయాలి. వాతావరణం బాలేనందున వరద లేకుండా చూడాలి – కాంటాలు (ధాన్యం) వెంటనే తరలించాలని: వర్షాలు, వరదలు పెరిగాయి. పంటలు, ధాన్యం నష్టపోకుండా వెంటనే సురక్షిత స్థలాలకు తరలించాలి. జిల్లా అధికారులు త్వరిత చర్యలు తీసుకోవాలి. గిట్టుబాటు ధరతో పాటు బోనస్ వేయాలి – యాసంగి పంటకు ఇప్పటివరకు బోనస్ ఇవ్వలేదులిలి: ఖర్చులు పెరిగినా ఆదాయం తగ్గింది. %మీరా%తో పాటు బోనస్ ఇవ్వాలి. యాసంగి పంటకు నేటికీ బోనస్ రాలేదు – వెంటనే చెల్లించాలి.ఊడుగుల లింగన్న మాట్లాడుతూ, "వ్యవసాయ ఖర్చులు పెరిగాయి, గిట్టుబాటు ధర లేదు, రైతులు రోడ్డున పడుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతులను అన్ని విధాలా ఆదుకోవాలి. లేకపోతే మరింత తీవ్ర పోరాటాలు చేపడతాం" అని హెచ్చరించారు. కార్యక్రమంలో చిర్ర యాకన్న, వర్రే వెంకన్న, చిమ్ముల కమలాకర్, సంపత్,లక్ష్మి, రాములు, రాజు తదితరులు పాల్గొన్నారు.

## శివ నామ స్మరణతో మార్మోగిన శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయం

**తొవ్వ, నర్సింహులపేట, అక్టోబర్. 27**
మహబూబాబాద్ జిల్లా నరసింహుల పేట మండల కేంద్రంలో కార్తీక మాసం మొదటి సోమవారం సందర్భంగా మండల కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వర నవగ్రహ ప్రసన్నాంజనేయ స్వామి వారి దేవాలయం భక్తులతో కిటకిటలాడింది. హర హర మహాదేవ శంభో శంకర నామస్మరణతో భక్తులు తండోపతండాలుగా పుణ్యస్నానాలు ఆచరించి ఆలయానికి చేరుకొని స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు దేవేందర్ శర్మ భక్తులకు అభిషేకాలు అర్చనలు నిర్వహించడం జరిగింది. మహిళా భక్తులు ఆలయంలోని ఉసిరి మారేడు చెట్ల కింద వత్తులు మరియు దీపాలు వెలిగించినారు. కార్తీక మాసం సందర్భంగా ఆలయాన్ని రంగురంగుల విద్యుత్తులైట్లతో అలంకారప్రాయంగా అమర్చినారు. ఆలయంలో సాయంత్రం 6 గంటలకు అర్చకులు భక్తుల సందడిలో ఆకాశదీపాన్ని వెలిగించగా ఆలయానికి చేరుకున్న భక్తులు సాయంకాలం ఆకారంలో ఆలయంలో ఓం



ఆకారంలో దీపాలు వెలిగించడం అందరిని ఆకట్టుకుంది.

# అసంపూర్తిగా గిరిజన గురుకులాలు!

**హైదరాబాద్, అక్టోబరు 27:**
అధికారుల నిర్లక్ష్యంతో గిరిజన గురుకులాల భవనాల నిర్మాణం పూర్తి కావడం లేదు. 18 నెలల్లో పూర్తి కావాల్సిన పనులు ఏళ్ల తరబడి పెండింగ్‌లోనే ఉన్నాయి. నిధులు ఉన్నా సకాలంలో పూర్తి చేయకపోవడంతో ఏటా 7 శాతం ఎస్ఎసఆర్ ధర పెంపుతో ఖజానాపై అదనపు భారం పడుతోంది. అధికారులు, కాంట్రాక్టర్ల కుమ్మక్కై నిబంధనలకు నీళ్లొదిలారన్న ఆరోపణలు ఉన్నాయి. మరోవైపు అద్దె భవనాల్లో సౌకర్యాలు లేక విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. గిరిజన సంక్షేమ శాఖ పరిధిలో 188 గురుకుల విద్యాసంస్థలు ఉన్నాయి. వాటిలో 98 గురుకులాల భవన నిర్మాణాలకు ప్రభుత్వం 2016-17, 2022-23లో రూ.463 కోట్లు మంజూరు చేసింది. ఒక్కో భవనానికి రూ.4.20 కోట్ల చొప్పున కేటాయించగా జీ ప్లస్ 3 భవనంతో పాటు ఓహెచ్ఎసఆర్, ప్రహరిగోడ, కిచెన్, డైనింగ్ నిర్మించాలి. ఇప్పటి వరకు రూ.164 కోట్ల ఖర్చుతో 43 భవనాల నిర్మాణం పూర్తి చేసినట్లు ఆ శాఖ నివేదికల్లో పేర్కొన్నా.. పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించకపోవడంతో వాటిలో చాలావరకు అందుబాటులోకి రాలేదు. ఇప్పటికీ మరో 51 భవనాల నిర్మాణం వివిధ దశల్లో ఉంది. 2022-23లో రూ.195 కోట్లతో 45 పనులు మంజూరు కాగా వీటిలో ఒక్కటీ పూర్తికాలేదు. 2016-17లో మంజూరైన వాటిలో సైతం చాలా వరకు అసంపూర్తిగానే ఉన్నాయి. కామారెడ్డి జిల్లా నాగిరెడ్డిపేటలో భవనం జీ ప్లస్ 2 వరకే పూర్తయింది. నిర్ణీత గడువులోపు పనులు పూర్తి చేయకుండా అదనపు నిధుల కోసం ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపారు. ఇబ్రహీంపట్నంలో కూడా ఇలాంటి పరిస్థితే నెలకొంది. నల్గొండ జిల్లా దామరచర్లలో ఇటీవల పనులు మొదలుపెట్టి మొదటి అంతస్తు శ్లాబ్ వేశారు. అదనపు నిధులు మంజూరయ్యాకే పనులు కొనసాగిస్తామని కాంట్రాక్టర్ పనులు ఆపేస్తే.. అధికారులు మౌనంగా ఉండిపోయారు.



రంగారెడ్డి జిల్లా కౌడిపల్లిలో స్థల సేకరణలో ఇబ్బందులను సాకుగా చూపుతూ పనులు మొదలుపెట్టలేదు. హైదరాబాద్, ఏటూరు నాగారం, భద్రాచలం, ఉట్నూరు, మెదక్ తదితర డివిజన్లలో కూడా భవనాలు పూర్తికాలేదు. ఈ పనులు మంజూరై 8 ఏళ్లు దాటిపోవడంతో ఏడాదికి 7 శాతం చొప్పున 56 శాతం ప్రభుత్వ ఖజానాపై అదనపు భారం పడింది. అప్పటి ధరలకు అనుగుణంగా ఒక్కో భవనానికి రూ.4.20 కోట్ల చొప్పున నిర్ణయించగా అదనంగా రూ.2.50 కోట్లకుపైనే చెల్లించాల్సి వచ్చింది. భవన నిర్మాణ పనుల్లో వేగం పెంచాల్సిన ఇంజినీరింగ్ అధికారులు కాంట్రాక్టర్లతో కుమ్మక్కై నిబంధనలను విస్మరించారు. అందుకు మెదక్ జిల్లా నర్సాపూర్, హైదరాబాద్‌లోని ఆసిఫనగర్ భవన నిర్మాణాలే ఉదాహరణ. నర్సాపూర్‌లో పునాదుల్లో రాయి కటింగ్‌కు సుమారు రూ.1.20 కోట్లు ఖర్చు చేశారు. వాస్తవానికి ప్రభుత్వం రాయి కటింగ్‌కు క్యూబిక్ మీటరుకు రూ.900 చొప్పున ధర నిర్ణయించగా ఇంజనీరింగ్ అధికారులు ఏకంగా రూ.2,200పైనే పెంచేశారు. ఈ ధర చాలా ఎక్కువని న్యాక్ అభ్యంతరం తెలిపినా పట్టించుకోలేదు. న్యాక్ నివేదికలను మాయంచేసి ఎక్కువ ధరకు బిల్లులు చేసినట్లు సమాచారం. భవనానికి కేటాయించిన రూ.4.20 కోట్లలో ఎక్కువ మొత్తం పునాదుల దశలోనే ఖర్చవడంతో నిధులు సరిపోవట్లేదంటూ పనులు ఆపి.. అదనపు నిధులు మంజూరు చేయాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం కొసమెరుపు. ఇక ఆసిఫ్ నగర్‌లో భవన నిర్మాణ పనులు మొదలుకాలేదు. ఇక్కడ అనుమతి లేకున్నా 110 మీటర్ల ప్రహరిగోడ నిర్మాణానికి రూ.1.10 కోట్లు ఖర్చు చేశారు. డీపీఆర్ లేకుండానే ప్రహరి నిర్మించేసి.. నిధులు సరిపోవట్లేదని భవన నిర్మాణాన్ని అసంపూర్తిగా వదిలేశారు. ఉన్నతాధికారుల పర్యవేక్షణ ఎంత లోపభూయిష్టంగా ఉందో చెప్పడానికి కూడా ఇవి నిదర్శనమన్న విమర్శలు వస్తున్నాయి.

## గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా మల్లం వెంకటేశం గౌడ్


**యాదాద్రి జిల్లా: రామన్నపేట: తోవ ప్రతినిధి: అక్టోబర్ 27**



అఖిల భరత గౌడ సంఘం ఆధ్వర్యంలో హైదరాబాదులో ఆదివారం జరిగిన రాష్ట్ర స్థాయి కార్యవర్గ సమావేశంలో అఖిల భారత గౌడ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి మిద్దెల మల్లేశం గౌడ్, రాష్ట్ర అధ్యక్షులు కూరెళ్ళ వేములయ్య గౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో అఖిల భారత గౌడ సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా మండలంలోని ఇంద్రపాల నగరం గ్రామానికి చెందిన మల్లం వెంకటేశం నియామకమయ్యారు. ఈ మేరకు నియామక పత్రాన్నిజాతీయ అధ్యక్షులు పేరం శివనాగేశ్వర రావుగౌడ్ అందజేశారు. ఈ సందర్భంగా మల్లం వెంకటేశం సోమవారం మండల కేంద్రంలో మీడియాతో మాట్లాడుతూ..కమ్యూనిటీ అభ్యున్నతికి, గౌడ జాతి విద్యార్థుల అభ్యున్నతికి తనవంతు సహాయ, సహకారాలు అందిస్తానని తెలిపారు. తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## నర్సింహుల పేట మండల నూతన ఎంపీడీవోగా ఏలూరి అంజలి

**తొవ్వ, నర్సింహులపేట, అక్టోబర్ 27 :**




మహబూబాబాద్ జిల్లా నరసింహులపేట మండలం నూతన ఎంపీడీవో గా ఏలూరు అంజలి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గ్రూప్ వన్ లో ఎంపికైన అంజలిని ప్రభుత్వం నర్సింహులపేట మండల ఎంపిడిఓగా నియమించగా శిక్షణ పూర్తిచేసిన అనంతరం సోమవారం బాధ్యతలు చేపట్టారు. అనంతరం ఆమె అధికారులతో సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి పట్ల ప్రత్యేక దృష్టి పెట్టనాన్ని ఈ సందర్భంగా ఆమె అన్నారు.

## మత్స్య కార్మికుల సొసైటీలకు నగదు చెల్లించాలి

### మండల మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు మంద వెంకన్న

**తొవ్వ, నర్సింహులపేట, అక్టోబర్ 27**



మహబూబాబాద్ జిల్లా నరసింహుల పేట మండలంలోని మత్స్య పారిశ్రా మిక సహకార సంఘం పరిధిలో నర్సింహులపేట, పెద్ద నాగారం, వంతడుపుల, రామన్నగూడెం, జయపురం మరియు బొజ్జన్నపేట మొదలగు (6) సొసైటీలు కలవు. ఆరు సొసైటీల కింద ఉన్నటువంటి చెరువులలో కుంటలలో ప్రతి సంవత్సరం ఆగస్టు నెలలో చేప పిల్లలు పోయాల్సి ఉన్నది. కానీ ప్రభుత్వం సకాలంలో చేప పిల్లలు పంపిణీ చేయకపోవడంతో మత్స్య కార్మికులు అప్పులు చేసి తమ సొంత డబ్బుతో చేప పిల్లలు ఖరీదు చేసి తెచ్చి చెరువులలో గుంటలో పోసుకున్నారు. ప్రభుత్వం ఇప్పుడు చేప పిల్లల పంపిణీ కార్యక్రమం చేపట్టింది. ప్రభుత్వం ఇచ్చే చేప పిల్లలు ఇప్పుడు చెరువులలో కుంటలలో పోసినట్లయితే చేప పిల్లల ఎదుగుదల భారంగా ఉంటుంది అందువలన మత్స్య కార్మికులు నష్టపోవలసి వస్తుంది. ప్రభుత్వం మత్స్య కార్మికులకు చేప పిల్లలకు బదులు సొసైటీలకు నగదు జమ చేయాలని నరసింహుల పేట మండల మత్స్య శ్రామిక సహకార సంఘం అధ్యక్షులు మంద వెంకన్న ప్రభుత్వాన్ని కోరారు.

## రూ.3 వేల కోట్ల ఆర్థిక మోసం కేసు నిందితుణ్ని..రూ.2 కోట్లు తీసుకుని వదిలేసిన ఎస్ఐ

**ముంబై నుంచి తీసుకొస్తూ మార్గమధ్యంలో డీల్..**
**అతడి కుటుంబసభ్యుల నుంచి డబ్బు వసూలు**
**ఆపై అతడు పారిపోవడానికి సహకారం**
**పరారయ్యాడని పైఅధికారులకు మస్కా**
**అంతర్గత విచారణలో రట్టయిన గుట్టు**

**హైదరాబాద్ సిటీ, అక్టోబరు 27:**
సుమారు రూ.3 వేల కోట్ల విలువైన ఆర్థిక మోసం కేసులో నిందితుణ్ని.. రూ.2 కోట్లు తీసుకుని వదిలేశాడో ఎస్ఐ! అతడు పరారయ్యాడంటూ పై అధికారులకు సమాచారమిచ్చాడు. అయితే.. సీపీ సజ్జనార్ ఆదేశాల మేరకు అధికారులు విచారణ జరపగా.. విస్తుపోయే విషయాలు తెలిసినట్లు సమాచారం. పోలీసు వర్గాలు తెలిపిన ప్రకారం.. సుమారు 3 వేల కోట్ల రూపాయల విలువైన ఆర్థిక మోసానికి సంబంధించి ఇటీవల ఒక కేసు నమోదైంది. పలు వ్యాపారాల్లో పెట్టుబడితే లాభాలిస్తామంటూ డబ్బు కొల్లగొట్టిన నిందితుణ్ని పట్టుకునేందుకు పోలీసులు ఒక టాస్క్‌ఫోర్స్ బృందాన్ని ఏర్పాటు చేశారు. దర్యాప్తు చేసిన ఆ బృందం.. నిందితుడు మహారాష్ట్రలోని ఓ ప్రాంతంలో తలదాచుకున్నట్లు గుర్తించింది. అతణ్ని పట్టుకునేందుకు నిబంధనల ప్రకారం ఒక సీఐ నేతృత్వంలోని బృందాన్ని అక్కడికి పంపించాల్సి ఉండగా.. ఓ ఎస్ఐ నేతృత్వంలోని టీమ్‌ను పంపించారు. ఆ బృందం అతణ్ని పట్టుకుని హైదరాబాద్‌కు తరలించేందుకు సిద్ధమైంది. ఆ సమయంలోనే.. సదరు సీఐ ఒక మాస్టర్ ప్లాన్ వేశాడు. తన బృందంలోని ఇతర సభ్యులకు తెలియకుండా.. రూ.2 కోట్లు ఇస్తే వదిలేస్తానంటూ నిందితుడితో ఒప్పందం కుదుర్చుకున్నాడు.

### వాహనాల మధ్య దూరం ఉండేలా..

నిందితుడితో డీల్ కుదుర్చుకున్న ఎస్ఐ.. తన బృందంలోని మిగతా సిబ్బంది అందరినీ ఒక వాహనంలో ఎక్కించి, తాను మాత్రం నిందితుడి వాహనంలో ఎక్కి హైదరాబాద్‌కు బయలు దేరాడు. ముందు బయలుదేరిన పోలీసు సిబ్బంది వాహనానికి.. తాను ప్రయాణిస్తున్న వాహనానికి మధ్య 30 కి.మీ దూరం ఉండేలా ప్లాన్ చేసుకున్నాడు. రూ.2 కోట్లు తీసుకుని ఫలానా హోటల్ వద్దకు రావాలంటూ.. నిందితుడి కుటుంబసభ్యులను ఫోన్ ద్వారా ఆదేశించాడు. వారు ఆ ఎస్ఐ చెప్పినట్టుగా ఒక హోటల్ వద్దకు వచ్చారు. నిందితునితో కలిసి ఆ హోటల్‌కు వెళ్లిన ఎస్ఐ.. వారి నుంచి డబ్బు తీసుకొని అతణ్ని వదిలేసినట్లు పోలీసుల ప్రాథమిక విచారణలో తేలినట్లు సమాచారం.




# ముఖానికి ట్రీట్‌మెంట్ చేయించుకున్న రష్మిక మందన్నా..

## "మాస్క్ తీయలేను గైస్" అన్న నేషనల్ క్రష్!

ఇండస్ట్రీ అంటే గ్లామర్ ప్రపంచం. ఇక్కడ అందం, ఆకర్షణే కెరీర్‌ను నిర్ణయిస్తాయి. ముఖ్యంగా హీరోయిన్‌లకు అయితే ఇది మరింత ప్రాధాన్యం కలిగిన అంశం. అందుకే చాలా మంది నటీమణులు ఫిట్‌గా కనిపించేందుకు కఠినమైన డైట్‌లు, వ్యాయామం, యోగా, బ్యూటీ ట్రీట్‌మెంట్‌లు చేసుకుంటూ ఉంటారు. తాజాగా ఈ జాబితాలో నేషనల్ క్రష్ రష్మిక మందన్నా కూడా చేరింది. తాజాగా రష్మిక ఒక ఎయిర్‌పోర్ట్‌లో కనిపించింది. అయితే ఈసారి ఆమె ఫోటోలు కాస్త వైరల్ అయ్యాయి , కారణం ఆమె ముఖం మీద మాస్క్. సాధారణంగా సెలబ్రిటీలు ఎయిర్‌పోర్ట్‌లో ఫోటోగ్రాఫర్ల కోసం కొద్దిసేపు మాస్క్ తీసి పోజులు ఇస్తారు. కానీ రష్మిక మాత్రం ఈసారి అలా చేయలేదు. 'ది గర్ల్‌ఫ్రెండ్' సినిమా ట్రైలర్ లాంచ్ ఈవెంట్ కోసం హైదరాబాద్‌కి వచ్చిన రష్మిక ఎయిర్‌పోర్ట్‌లో కనిపించింది. బ్లాక్ అవుట్‌ఫిట్‌లో, బ్లాక్ మాస్క్‌తో చాలా సింపుల్‌గా కనిపించింది. అక్కడ ఉన్న ఫోటోగ్రాఫర్లు, అభిమానులు "మాస్క్ తీయండి మేడమ్, ఒక ఫోటో ప్లీజ్!" అని కోరగా, రష్మిక నవ్వుతూ .. "ఫేస్ ట్రీట్‌మెంట్ అయ్యింది గైస్, తీయలేను" అని సమాధానమి చ్చింది. ఆ





ఒక్క మాటతో సోషల్ మీడియాలో చర్చలు మొదల య్యాయి. "రష్మిక ముఖానికి ఏమైంది?", "ఏ ట్రీట్‌మెంట్ చేయించు కుందో?", "లిప్ ఫిల్లర్ వేసుకుందా?" అంటూ నెటిజన్లు ఊహాగానాలు మొదలుపెట్టారు. ఇటీవల రష్మిక కొత్త ఫోటోలు, వీడియోల్లో ఆమె లుక్‌లో స్వల్ప మార్పులు కనిపించాయని అభిమానులు చెబుతున్నారు. ముఖ్యంగా లిప్స్ దగ్గర కొద్దిగా ఉబ్బినట్లు కనిపిస్తోందని, బ్యూటీ ఎన్‌హాన్స్‌మెంట్ ట్రీట్‌మెంట్ చేయించుకుందేమో అని సోషల్ మీడియాలో కామెంట్లు వస్తున్నాయి. కొంతమంది అభిమానులు అయితే .. "రష్మిక సహజంగా అందంగా ఉంటుంది. ఇలాంటి ట్రీట్‌మెంట్‌ల అవసరం లేదు", "నేచురల్ లుక్‌నే అందం. రష్మిక మామూలుగానే చక్కగా ఉంటుంది" అని రాసుకొస్తున్నారు. అయితే మరికొందరు నెటిజన్లు మాత్రం రష్మిక వ్యక్తిగత జీవితంపై ఊహాగానాలు చేస్తున్నారు. "ఇటీవల రష్మిక, విజయ్ దేవరకొండ లవ్ రూమర్స్ ఎక్కువవుతున్నాయి. బహుశా పెళ్లికి ముందు కొత్త లుక్ కోసం ఇలా చేసుకుందేమో?" అని చెబుతున్నారు. కెరీర్ పరంగా రష్మిక చాలా బిజీగా ఉంది. తెలుగుతో పాటు హిందీలోను పలు చిత్రాలు చేస్తూ సందడి చేస్తుంది.

# 11ఏళ్ల తర్వాత టాలీవుడ్‌కి రీఎంట్రీ ఇస్తున్న బాలీవుడ్ బ్యూటీ ..



కోలీవుడ్ స్టార్ హీరో సూర్య టాలీవుడ్‌లో స్ట్రైట్ సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. వెంకీ అట్లూరి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ ద్విభాషా చిత్రం (తెలుగు%-%తమిళం) ప్రస్తుతం "%ూబతీఅఖు% 46" అనే వర్కింగ్ టైటిల్‌తో రూపొందుతోంది. చిత్రంకి సంబంధించిన ఒక్కో అప్‌డేట్‌తో అంచనాలు ఆకాశాన్నంటుతున్నాయి. తాజాగా ఈ మూవీ టీమ్ మరో ఆసక్తికరమైన సమాచారం బయట పెట్టింది. బాలీవుడ్ సీనియర్ నటి రవీనా టాండన్ ఈ చిత్రంలో ఓ కీలక పాత్రలో నటిస్తున్నట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు.

ఆమె పుట్టినరోజు (అక్టోబర్ 26) సందర్భంగా సినిమా యూనిట్ రవీనాకు బర్త్‌డే విషెస్ చెబుతూ ఒక స్పెషల్ పోస్టర్‌ను విడుదల చేసింది. "మీరు మా ప్రయాణంలో భాగం అవ్వడం ఆనందంగా ఉంది%ొ% రాబోయే అద్భుతమైన జర్నీ కోసం ఎదురుచూస్తున్నాం" అంటూ మేకర్స్ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు.'సూర్య 46'లో 'ప్రేమలు' ఫేమ్ మమితా బైజు కథానాయికగా నటిస్తుండగా, సీనియర్ నటి రాధికా శరత్‌కుమార్ ఒక ముఖ్యమైన పాత్రలో కనిపించనున్నారు. ఇప్పుడు రవీనా టాండన్ కూడా జాయిన్ కావడంతో ఈ ప్రాజెక్ట్‌పై మరింత హైప్ పెరిగింది. ఆమె పాత్రపై ఇప్పుడు అందరిలో ఆసక్తికర చర్చలు నడుస్తున్నాయి. భావోద్వేగాలు, కమర్షియల్ ఎలిమెంట్స్‌ను సమపాళ్లలో మిళితం చేసే దర్శకుడిగా వెంకీ అట్లూరి మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. 'తొలి ప్రేమ', 'సార్', 'లక్కీ భాస్కర్' వంటి సినిమాలతో బ్లాక్‌బస్టర్ హిట్లు అందించారు. ఇప్పుడు వర్సటైల్ నటుడు సూర్యతో కలిసి చేస్తున్నందున ఈ కాంబినేషన్‌పై ప్రేక్షకుల్లో ప్రత్యేకమైన ఆసక్తి నెలకొంది. కాగా, ఒకప్పుడు బాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్‌గా వెలుగొందిన రవీనా టాండన్, తెలుగు ప్రేక్షకులకు కూడా సుపరిచితమే. ఆమె గతంలో నందమూరి బాలకృష్ణ సరసన 'బంగారు బుల్లోడు', అక్కినేని నాగార్జునతో 'ఆకాశవీధిలో' చిత్రాల్లో నటించి ఆకట్టుకున్నారు. తర్వాత 2014లో మోహన్ బాబుతో కలిసి 'పాండవులు పాండవులు తుమ్మెద'లో కనిపించారు. ఇటీవల 'కేజీఎఫ్ 2'లో రమికా సేన్ పాత్రకి దేశవ్యాప్తంగా ప్రశంసలు లభించాయి. ఇప్పుడు దాదాపు పదేళ్ల విరామం తర్వాత రవీనా టాండన్ 'సూర్య 46' ద్వారా టాలీవుడ్‌కి రీఎంట్రీ ఇస్తున్నారు.

# రజనీకాంత్- కమల్ మూవీపై తొలిగిన సందేహాలు.. క్లారిటీ ఇచ్చిన కూతుళ్లు





తమిళ సినీ అభిమానులకు శుభవార్త. సూపర్‌స్టార్ రజనీకాంత్, ఉలగనాయగన్ కమల్ హాసన్ కాంబినేషన్‌లో ఓ భారీ సినిమా రాబోతోంది. చాలా కాలంగా ఈ ఇద్దరు దిగ్గజాలు ఒకే తెరపై కనిపించాలని అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ కలయికలో సినిమా రూపుదిద్దుకోబోతుందనే వార్తపై అధికారిక సమాచారం బయటకు వచ్చింది. ఇప్పటివరకు ఈ ప్రాజెక్ట్‌కి సంబంధించి దర్శకుడి పేరు, షూటింగ్ ప్రారంభం వంటి వివరాలు బయటకు రాలేదు. మొదట్లో ఈ చిత్రానికి లోకేశ్ కనగరాజ్ దర్శకత్వం వహిస్తారని వార్తలు వచ్చాయి. ఆ తరువాత ప్రదీప్ రంగనాథన్ పేరు వినిపించింది. కానీ తాను ఈ ప్రాజెక్ట్‌లో లేనని ప్రదీప్ స్పష్టం చేశారు. దీంతో సినిమా జరుగుతుందా లేదా అనే సందేహాలు అభిమానుల్లో మొదలయ్యాయి. అయితే తాజాగా రజనీకాంత్ కూతురు సౌందర్య రజనీకాంత్, కమల్ హాసన్ కుమార్తె శ్రుతి హాసన్ చెన్నైలో జరిగిన ఒక అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో పాల్గొని త్వరలోనే ఈ ప్రాజెక్ట్ తెరకెక్కుతుందని ధృవీకరించారు. రజనీకాంత్, కమల్ హాసన్ కాంబినేషన్‌లో సినిమా తప్పకుండా తెరకెక్కుతుందని, ఈ చిత్రాన్ని రాజ్ కమల్ ఫిల్మ్ ఇంటర్నేషనల్ పతాకంపై నిర్మించబోతున్నారని వెల్లడించారు. ప్రస్తుతం ప్రీ%-%ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయని, పూర్తి వివరాలు త్వరలో అధికారికంగా ప్రకటించనున్నారని తెలిపారు.ఇక ఇటీవల సైమా అవార్డుల వేడుకలో కమల్ హాసన్ కూడా ఈ విషయం గురించి స్పందించారు. "మేమిద్దరం కలిసి నటించాలని చాలా కాలంగా ప్లాన్ చేస్తున్నాం. ప్రేక్షకులు మా కాంబినేషన్ చూసి సంతోషిస్తే మాకే ఆనందం. త్వరలోనే మీ ముందుకు రాబోతున్నాం," అని అన్నారు.గతంలో ఈ ఇద్దరూ 'అపూర్వ రాగంగళ్', 'మూంద్రు ముడిచ్చు', 'అంతులేని కథ' వంటి చిత్రాల్లో కలిసి నటించి బ్లాక్‌బస్టర్ హిట్లు అందించారు. 1979లో వచ్చిన అల్లావుద్దీనుమ్ అద్భుత విళక్కుమ్ తర్వాత వీరిద్దరూ కలిసి నటించలేదు.తాజా సమాచారం ప్రకారం, ఈ భారీ ప్రాజెక్ట్‌కు జైలర్ ఫేమ్ నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వం వహించనున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం రజనీకాంత్‌తో చేస్తున్న జైలర్ 2 పూర్తి అయిన వెంటనే ఈ సినిమా పట్టాలెక్కనుందని కోలీవుడ్ వర్గాలు వెల్లడిస్తున్నాయి. ఈ ప్రాజెక్ట్‌కి సంబంధించిన అధికారిక ప్రకటన రాబోయే రోజులలో వెలువడనుంది. సూపర్‌స్టార్ %-% ఉలగనాయగన్ కాంబో మళ్లీ తెరపై మాయాజాలం చేయనున్నారనే ఉత్సాహం అభిమానుల్లో కనిపిస్తోంది.

## ఇండియాలోనే నెం.1గా మెగాస్టార్

# చిరంజీవి 'మీసాల పిల్ల' సాంగ్..

మెగాస్టార్ చిరంజీవి, నయనతార జంటగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'మన శంకర వరప్రసాద్ గారు' సినిమా ప్రస్తుతం టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది. మెగాస్టార్ రియల్ నేమ్‌తో వస్తున్న ఈ మాస్ ఎంటర్‌టైనర్‌పై అభిమానుల్లో భారీ అంచనాలు ఉన్నాయి. భీమ్స్ సిసిరిలియో స్వరపరిచిన ఫస్ట్ సింగిల్ 'మీసాల పిల్ల' కొద్ది రోజుల క్రితం విడుదల కాగా, ఈ పాట మొదట్లో విమర్శలు ఎదుర్కొన్నప్పటికీ, ఇప్పుడు దేశవ్యాప్తంగా సెన్సేషన్‌గా మారింది. యూట్యూబ్‌లోనే కాకుండా అన్ని మ్యూజిక్ ప్లాట్‌ఫాంలలోనూ ఈ సాంగ్ నంబర్ వన్ ట్రెండింగ్‌లో నిలిచింది. యూట్యూబ్‌లో 30 మిలియన్లకు పైగా వ్యూస్, ఇన్‌స్టాగ్రామ్‌లో 30 వేలకు పైగా రీల్స్, 300 మిలియన్ వ్యూస్ ఇలా అన్ని మ్యూజిక్ ప్లాట్‌ఫాంలలో కలిపి 50 మిలియన్స్ ప్లేయింగ్స్ సాధించింది. ట్రోలింగ్, మీమ్స్, నెగటివ్ కామెంట్స్ అన్నీ వచ్చినా, ఈ పాట క్రేజ్ మాత్రం ఏ మాత్రం తగ్గలేదు. పబ్లిక్‌లో బాగా పాపులర్ అవుతూ "వింటేజ్ చిరంజీవి"ను మళ్లీ గుర్తుచేస్తోందని అభిమానులు చెబుతున్నారు. 'మన శంకర వరప్రసాద్ గారు' చిత్రానికి భీమ్స్ ఇది కెరీర్‌లోనే అతిపెద్ద ప్రాజెక్ట్. ఉదిత్ నారాయణ్ వాయిస్‌లో వచ్చిన ఈ మాస్ నంబర్ ప్రేక్షకుల్లో ఆకట్టుకుంది. చిరంజీవి డ్యాన్స్ మూవ్స్, నయనతార స్క్రీన్ ప్రెజెన్స్, అనిల్ రావిపూడి మాస్ టచ్ అన్నీ కలిసి ఈ పాట అందరి దృష్టిని ఆకర్షించేలా చేశాయి. సోషల్ మీడియాలో కొంతమంది ఈ పాటను "సీరియల్ సాంగ్" అంటూ ట్రోల్ చేసినా, అభిమానులు మాత్రం "చిరు స్టైల్ మాస్ ఎంటర్టైనర్" అంటూ సపోర్ట్ చేస్తున్నారు. ఈ సాంగ్ క్రేజ్ కారణంగా సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి. ఈ సినిమాలో విక్టరీ వెంకటేష్ ప్రత్యేక పాత్రలో కనిపించనున్నారు. ఇప్పటికే ఆయన షూటింగ్‌లో పాల్గొన్నట్లు సమాచారం. చిరంజీవి %-% వెంకటేష్ కాంబినేషన్‌లో వచ్చే సీన్‌లపై భారీ హైప్ ఉంది. షైన్ స్క్రీన్స్, గోల్డ్‌బాక్స్ ఎంటర్టైన్‌మెంట్స్ బ్యానర్లపై సాహు గారపాటి, సుష్మిత కొణిదెల సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. "2026 సంక్రాంతి కానుకగా వస్తున్నాం"లి అంటూ టీమ్ ఇప్పటికే ప్రకటించింది. "ట్రోలింగ్ ఎంతున్నా సరే, మెగాస్టార్ గ్రేస్‌ను ఆపలేరు. 'మీసాల పిల్ల' ఇండియాలో యునానిమస్ మ్యూజికల్ సెన్సేషన్‌గా నిలిచింది" అని చిత్ర బృందం సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది.

# తెలుగులో అదరగొట్టిన విక్రమ్ తనయుడు..

## సినిమా కోసం మూడేళ్లు కబడ్డీ నేర్చుకున్నానంటూ కామెంట్


తమిళంలో ఘన విజయాన్ని సాధించిన బైసన్ సినిమా తెలుగులో ప్రేక్షకులను ఆకట్టుకోవడానికి సిద్ధమైంది. అప్లాజ్ ఎంటర్టైన్మెంట్స్, నీలం స్టూడియోస్ బ్యానర్‌లో పా. రంజిత్ సమర్పణలో, సమీర్ నాయర్, దీపక్ సెగల్, పా. రంజిత్, అదితి ఆనంద్ సంయుక్తంగా నిర్మించిన ఈ చిత్రాన్ని మారి సెల్వరాజ్ తెరకెక్కించారు. హీరోగా ధృవ్ విక్రమ్ హీరోయిన్‌గా అనుపమ పరమేశ్వరన్ నటించిన ఈ చిత్రానికి సంగీతం నివాస్ కె. ప్రసన్న అందించారు. తెలుగు వెర్షన్ జగదంబే ఫిల్మ్స్ బ్యానర్ ద్వారా అక్టోబర్ 24న విడుదల చేయనున్నారు. ఇప్పటికే ఈ చిత్రం తెలుగులో విడుదలై మంచి విజయం సాధించింది. తెలుగులో విడుదల అవుతున్న క్రమంలో హైదరాబాద్‌లో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హీరో ధృవ్ విక్రమ్ మాట్లాడుతూ, "తెలుగులో బైసన్ ప్రమోషన్ కోసం హైదరాబాదుకు రావడం నాకు చాలా ప్రత్యేకం. ఈ సినిమాలో నేను మూడు సంవత్సరాలు కష్టపడ్డాను,

కబడ్డీ నేర్చుకున్నాను. నంబర్ల గురించి కాదు, ప్రేక్షకుల ప్రేమ గురించి మాత్రమే ఆలోచిస్తున్నాను. మా నాన్న విక్రమ్ గారు ఎలాంటి బ్యాక్‌గ్రౌండ్ లేకుండా స్టార్ అయ్యారు. నేను కూడా ఆయనలాగే కష్టపడి, తెలుగు ప్రేక్షకుల అభిమానాన్ని పొందాలని కోరుకుంటున్నాను. అక్టోబర్ 24న మా సినిమాను తప్పకుండా చూడండి," అని అన్నారు. హాయ్ నాన్న డైరక్టర్ శౌర్య నాకు ఫ్రెండ్ తనే తెలుగులో నాకు రాసిచ్చారు అని కామెంట్ చేశాడు.. ఈ సినిమా చేసేటప్పుడు పలుమార్లు గాయపడ్డా. ఎడమ చెయ్యి కూడా విరిగింది మూడు పళ్లు దెబ్బతిన్నాయి. పలు గాయాలయ్యాయి అని చెప్పుకొచ్చారు

ధ్రువ్. ఇక హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్ మాట్లాడుతూ, "మారి సెల్వరాజ్ గారి మొదటి సినిమా నుంచే ఆయనతో పనిచేయాలని అనుకున్నాను. ఆ అవకాశం బైసన్ ద్వారా దక్కింది. ఈ మూవీ ద్వారా చాలా నేర్చుకున్నాను. ధృవ్ ప్యాషన్, డెడికేషన్ చూసి నిజంగా ఇంప్రెస్ అయ్యాను. తమిళంలో ఇప్పటికే మంచి స్పందన వచ్చింది. ఇప్పుడు తెలుగులో కూడా పెద్ద హిట్ అవుతుందని నమ్ముతున్నాను అని అన్నారు. మారి సెల్వరాజ్ దర్శకత్వం వహించిన బైసన్ అర్జున అవార్డు గ్రహీత మణతి గణేశన్ జీవితంపై ఆధారపడి రూపొందించబడింది.

సామాజిక భావాలు, క్రీడా స్ఫూర్తి, మానవ విలువల మేళవింపుతో రూపొందిన ఈ సినిమా తమిళనాడులో ఘన విజయాన్ని సాధించి, ఇప్పుడు తెలుగు ప్రేక్షకుల హృదయాలను గెలుచుకోవడానికి సిద్ధమవుతోంది.

# ప్రపంచానికి తన కూతురిని పరిచయం చేసిన దీపికా పదుకొణే..



బాలీవుడ్ స్టార్ కపుల్ దీపికా పదుకొనె - రణ్‌వీర్ సింగ్ దంపతులు గత ఏడాది సెప్టెంబర్‌లో అమ్మానాన్నలుగా ప్రమోషన్ పొందిన సంగతి తెలిసిందే. వీరి పాపకు "దువా" అని పేరుపెట్టుకున్నారు. అయితే ఇతర సెలబ్రిటీలలాగే వీరు కూడా తమ బిడ్డ ప్రైవసీకి ప్రాధాన్యం ఇస్తూ " నో ఫోటో పాలసీ "ని అనుసరిస్తూ వచ్చారు. అంటే తమ కూతురి ముఖాన్ని మీడియా లేదా సోషల్ మీడియాలో బహిర్గతం చేయలేదు. ఓ సారి దీపికా తన పాప దువాతో కలిసి ఎయిర్‌పోర్ట్‌లో కనిపించగా, పాపరాజీలు వీడియో తీసేందుకు ప్రయత్నించగా, దీపిక వెంటనే గమనించి రికార్డింగ్ ఆపేయమని గట్టిగా చెప్పింది. పాప ముఖం కెమెరాలో పడకూడదనే ఉద్దేశంతో ఆమె అక్కడే వీడియో తీసిన వ్యక్తిపై అసహనం వ్యక్తం చేసింది. ఆ సమయంలో చాలామంది దీపిక నిర్ణయాన్ని సమర్థించారు. తల్లిదండ్రులు తమ బిడ్డ ప్రైవసీ కోరుకుంటున్నప్పుడు దాన్ని గౌరవించాలి", "ప్రతి పిల్లకి ప్రైవసీ హక్కు ఉంది" అంటూ కామెంట్లు చేసారు. సెలబ్రిటీ పిల్లలపైన పాపరాజీలు ఇలా ప్రవర్తించడం తప్పు అంటూ మీడియాపై ఆగ్రహం వ్యక్తం చేశారు.అయితే తాజాగా బాలీవుడ్ సూపర్ స్టార్స్ రణ్‌వీర్ సింగ్ , దీపికా పదుకుణే ల జంట దీపావళి వేడుకలను వైభవంగా జరుపుకున్నారు. కూతురు దువాతో కలిసి జరుపుకోవడంతో వారి ఆనందానికి అవధులు లేవు. ఈ సారి వారి ఇంట దివాళీ వేడుకలు మరింత ప్రత్యేకంగా మారాయి అనే చెప్పాలి. అయితే ఇన్నాళ్లు తమ కూతురి ఫేస్‌ని సీక్రెట్‌గా ఉంచిన దీపిక,రణ్‌వీర్ సింగ్ జంట దీపావళి పండుగని పురస్కరించుకొని కూతురు దువాతో కలిసి దిగిన ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేసి తమ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ ఫోటోలు చూసిన ఫ్యాన్స్, నెటిజన్స్ దువా చాలా క్యూట్‌గా ఉందని కామెంట్ చేస్తున్నారు. ఇక దీపికా విషయానికి వస్తే.. ఇటీవల 'కల్కి 2898 ' చిత్రంతో తెలుగు ప్రేక్షకులను ఆకట్టుకున్న దీపికా పదుకొనె, ఇప్పుడు స్టైలిష్ స్టార్ అల్లు అర్జున్ సరసన నటించబోతోంది. ఈ భారీ చిత్రాన్ని దర్శకుడు అట్లీ కుమార్ తెరకెక్కించనున్నాడు. త్వరలోనే ఈ విజువల్ వండర్ మూవీ షూటింగ్ ప్రారంభం కానుంది.

Published and printed by; MUKESH VEERANTI.TEL NO;T/TG/619.2024.Cell no ;9398236146.8328649322.gmail.Thovvanews@gmail.com Head office:THOVVA NEWS.#5-70/5/4. PLOT NO 36.SAI MAHADEV NAGAR.PARVATHAPUR.MEDIPALLI. FIZADHIGUDAMEDCHAL MALKAJGIRI..Pin.5000399398236146